# మత్తు దించాల్సిందే..




- మత్తు పదార్థాల నివారణకు రంగంలోకి షాడో బృందాలు
- సైబరాబాద్ పరిధిలో రెండు రోజుల్లోనే 500 కిలోల గంజాయి పట్టివేత

సిటీబ్యూరో, డిసెంబర్ 16 (నమస్తే తెలంగాణ): గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాల రవాణాపై సైబరాబాద్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. డ్రగ్స్ వినియోగంపై, విక్రయాలపై ఉక్కు పాదం మోపుతామని ఇటీవలే సైబరాబాద్ సీపీగా బాధ్యతలు చేపట్టిన అవినాష్‌మహంతి ఆ దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ మాఫియాల మత్తు దించాల్సిందేనని సీపీ పోలీసు అధికారులను ఆదేశించారు.ఈ క్రమంలోనే గంజాయి, ఇతర డ్రగ్స్ రవాణా, క్రయ, విక్రయాలపై పటిష్ట నిఘా పెట్టేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపినట్లు తెలిసింది. ఈ బృందాల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఆ మేరకు ఇక్కడకు వచ్చే గంజాయి రవాణాపై దాడులు జరిపి పెద్ద ఎత్తున గంజాయిని పట్టుకుని, నిందితులను కటకటాల్లోకి పంపిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇందులో భాగంగానే గడిచిన రెండు రోజుల్లోనే కమిషనరేట్ పరిధిలో 1.6 కోట్ల విలువైన 500 కిలోల గంజాయిని పట్టుకుని నిందితులను అరెస్టు చేశారు. ఇందులో ఒడిశా నుంచి ధూల్‌పేటకు 100 కిలోల గంజాయిని తరలిస్తున్న కేసులో ఇద్దరు, ఒడిశా నుంచి మహారాష్ట్రకు 400 కిలోల గంజాయిని తరలిస్తున్న కేసులో ఇద్దరు నిందితులను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు.

### డ్రగ్స్ నివారణకు రంగంలోకి షాడో బృందాలు..

డ్రగ్స్ నివారణ కోసం షాడో బృందాలు రంగంలోకి దిగాయి. ఈ బృందాలు గంజాయిని పండించే ప్రాంతాలు, విక్రయించే వారి వివరాలతో పాటు రవాణా చేసేవారి వివరాలను సేకరిస్తాయి. నగరంలోనే కాకుండా గంజాయి పండించే ప్రాంతాలైన ఒడిశా, విశాఖపట్నం, విజయనగరం తదితర ప్రాంతాల్లో ఈ షాడో బృందాలు నిఘా పెడుతున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. గంజాయి సాగుచేసే వారితో పాటు వారి వద్ద నుంచి కొనుగోలు చేసే వారిపై ఈ బృందాలు నిరంతరం నిఘా పెడతాయి. ఎప్పటికప్పుడు సమాచారాన్ని సంబంధిత దర్యాప్తు సంస్థలకు చేరవేస్తాయి. సాగు కేంద్రాల వద్ద నుంచి ఎవరైనా గంజాయి కొనుగోలు చేసినా, నగరానికి గాని లేదా నగరం మీదుగా ఇతర ప్రాంతాలకు తరలించే ప్రయత్నం చేసినా వెంటనే ఆ సమాచారాన్ని పూర్తి ఆధారాలతో సంబంధిత పోలీసులకు షాడో బృందాలు చేరవేస్తాయి. ఈ మేరకు పోలీసు బృందాలు అప్రమత్తమై గంజాయి మాఫియాలపై మెరుపు దాడులు జరిపి, నిందితులను అరెస్టు చేస్తారని.. అలాగే గంజాయిని సీజ్ చేస్తారని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

# బీసీల డిమాండ్లను అమలు చేయాలి

### రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య



కాచిగూడ, డిసెంబర్ 16: కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చేర్చిన బీసీల డిమాండ్లను వెంటనే అమలు చేయాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కోరారు. శనివారం అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డిని ఆర్.కృష్ణయ్య మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ... కులాల వారీగా జనాభా లెక్కల ప్రకారం ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 20 నుంచి 40 శాతం వరకు , విద్య, ఉద్యోగాల రిజర్వేషన్లను 25 శాతం నుంచి 52 శాతానికి పెంచాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ కృష్ణ, రాజేందర్, అనంతయ్య, వెంకటేశ్, భూపేశ్‌సాగర్, సుధాకర్, రామకృష్ణ, పృథ్వీగౌడ్, నరసింహ గౌడ్, కృష్ణ యాదవ్, కృష్ణమూర్తి, శివకృష్ణ, శివ, మల్లేశ్ పాల్గొన్నారు.


**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**
**సూపరింటెండింగ్ ఇంజినీర్ కార్యాలయం, కూకట్‌పల్లి జోన్, GHMC.**
GHMC

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన**

**NIT No. 33/SE/KPZ/GHMC/2023-24, తేది: 15-12-2023. పని పేరు:** ఇన్‌స్టంట్ రిపేర్ టీమ్, ట్విన్‌సెల్ బాక్స్ కల్వర్ట్. **అంచనా మొత్తం/ECV (రూ. లక్షలలో): 228.00. బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది/చివరి తేది & సమయం:** 16-12-2023న ఉ|| 11.00 గం./19-12-2023న ఉ|| 11.00 గం. **అధికారి పేరు & చిరునామా, సెల్ నెం:** SE/KPZ, GHMC. సెల్ నెం: 9989930363.

సం/- **సూపరింటెండింగ్ ఇంజినీర్, కూకట్‌పల్లి జోన్, GHMC.**
DIPR RO.No. 8714-PP/CL/ADVT/1/2023-24, Dt: 16-12-2023



**PUBLIC NOTICE**

The General Public are hereby informed that, my client,**M/s.ICICI Bank Ltd** having its Registered Office, ICICI Bank Towers, Near Chakli Circle, Old Padra Road, Vadodara 390007 and also having Branch offices at Secunderabad and Hyderabad; are into the business of providing credit facility to customers through Home Loans and Mortgage Loans.

One, **Mr.Sabyasachi Sinha** has approached my client at Branch office in Karkhana, secunderabad for availing a loan on the property bearing House on Plot No.102 A, admeasuring 183 Sq.yds, in Sy.no.136, 137, 138, 139, 141, 142, 140, 143, 144 & 145, Situated at Sunshine Park Annex, Ghatkesar Village, Grampanchayat&Mandal. R R District, Hyderabad and the said loan was sanctioned and disbursed vide A/c.No.LBHYD00002384913 and 145802.

It is informed that **Mr.Sabyasachi Sinha** has repaid the entire outstanding loan amount and the loan is closed.

It is further informed to the General Public that the original title document with GHMC approved building layout of the above mentioned property i.eRegistered Sale Deed bearing no. 2043 of 2013 dated 06.04.2013 pertaining to the property has lost/misplaced in my client custody during the shifting of Home Loan Division from Vikrampuri to Kharkana and the same are not traceable by my client.

Hence, it is informed to all the public not to deal or carry out any Transactions with any one except Mr.Sabyasachi Sinha on the basis of the said missing original document and if any person has found the above mentioned Title deeds, the same may be returned by way of registered post to the address given below or inform the undersigned by telephone.

Incase any person indulges or already indulged in any transaction with the said missing original documents, he/she shall be liable for legal action including penal and monetary damages.

Sd/- **K.RAMRATAN REDDY,** Advocate,
#A 13, Ground Floor, Behind KFC,
Vikrampuri Colony, Secundrabad-500 009.
Cell: 9390399911& 9393099911
Email:**K3r.advocate@gmail.com**


# నర్సరీ మొక్కల మాటున.. గంజాయి తరలింపు

- రూ.కోటి విలువైన ఎండు గంజాయి స్వాధీనం..
- వివరాలు వెల్లడించిన బాలానగర్ జోన్ డీసీపీ శ్రీనివాసరావు


వివరాలు వెల్లడిస్తున్న బాలానగర్ జోన్ డీసీపీ శ్రీనివాసరావు

కుత్బుల్లాపూర్, డిసెంబర్16 : ఒడిశా నుంచి మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్న వాహనాన్ని జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు పట్టుకున్నారు. గంజాయితో పాటు ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. శనివారం బాలానగర్ జోన్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారు. మధ్యప్రదేశ్ ఇండోర్ తీన్‌ఇమ్లీ ప్రాంతానికి చెందిన బబ్లూఖరే అలియాస్ కృష్ణ (23), బర్నావర్‌కు చెందిన గోవింద్ పాటిదార్(42) లారీ డ్రైవర్లు. ఇద్దరు కలిసి ఒడిశా ప్రాంతానికి చెందిన బబ్లూ నుంచి మహారాష్ట్ర లాతూర్‌లో ఉన్న అరవింద్ వద్దకు 400 కేజీల ఎండు గంజాయిని లారీలో నర్సరీ మొక్కల మాటున తరలిస్తున్నారు. ఈ క్రమంలో మార్గమధ్యలో జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని టీఎస్‌ఐఐసీ కాలనీ సమీపంలోకి చేరుకోగానే... విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం బాలానగర్ ఎస్‌ఓటీ టీంతో పాటు జీడిమెట్ల పోలీసులు చేపట్టిన వాహనాల తనిఖీలో పట్టుకున్నారు. కాగా రూ.కోటి విలువ చేసే ఎండు గంజాయితో పాటు లారీ, రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఇద్దరు డ్రైవర్లను రిమాండ్‌కు తరలించారు. ప్రధాన నిందితులు బబ్లూ, అరవింద్ పరారీలో ఉన్నారు.



## సాలార్‌జంగ్ మ్యూజియం ఆవిర్భావ దినోత్సవం

చార్మినార్, డిసెంబర్ 16 : సాలార్‌జంగ్ మ్యూజియం ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మ్యూజియాన్ని నెలకొల్పి 73 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సాలార్‌జంగ్ మ్యూజియం వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని డైరెక్టర్ ఆశిష్‌గోయల్ సాలార్‌జంగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మ్యూజియంలో సందర్శకుల కోసం మరో గ్యాలరీని అందుబాటులోకి తీసుకువచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన హుక్కా ప్రదర్శనశాలను మ్యూజియం డైరెక్టర్ ప్రారంభించారు.

## 21న ఓయూలో మహిళలకు ప్రత్యేక జాబ్ మేళా

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 16: ఉస్మానియా యూనివర్సిటీలోని యూనివర్సిటీ ఎంప్లాయ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ అండ్ గైడెన్స్ బ్యూరో (మోడల్ కెరియర్ సెంటర్)లో ఈ నెల 21న మహిళలకు ప్రత్యేక జాబ్ మేళా నిర్వహించనున్నట్లు బ్యూరో డిప్యూటీ చీఫ్ టి.రాము ఒక ప్రకటనలో తెలిపారు. రిలయన్స్ నిప్పోన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో లైఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఉద్యోగాల కోసం ఈ మేళా నిర్వహిస్తున్నారు. కనీసం డిగ్రీ ఉత్తీర్ణులై ఉండి, 29 నుంచి 45 ఏండ్ల మధ్య ఉన్న మహిళలు అర్హులు. అభ్యర్థులు బయోడేటా, సర్టిఫికెట్లతో హాజరు కావాలని, వివరాలకు 83400 37123 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.


**యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**

**వేలం కోసం బహిరంగ ప్రకటన- తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన**

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: **27 డిసెంబర్ 2023న మ. 12.30 గం. నుండి మ. 3.30 గం.** మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

**రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:**

| క్ర. సం. | బ్రాంచ్ పేరు | వినియోగదారు పేరు | రుణ A/c నం. | బకాయి మొత్తం | డిమాండ్ నోటీస్ తేది | స్థూల బరువు | నికర బరువు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | అత్తాపూర్ TG | సయ్యద్ సఫ్దర్ హుస్సేన్ | XXXXXXXXXXX1901 | 160108 | 09-నవంబర్-23 | 50.000 | 42.700 |
| 2 | ఎల్ బి నగర్, హైదరాబాద్ | ఉప్పలపల్లి కవిత | XXXXXXXXXXX6850 | 107939 | 09-నవంబర్-23 | 33.700 | 27.200 |
| 3 | మెహదీపట్నం, హైదరాబాద్ | మొహమ్మద్ ఆసిఫ్ | XXXXXXXXXXX2247 | 78225 | 09-నవంబర్-23 | 36.100 | 29.500 |
| 4 | మియాపూర్, హైదరాబాద్ | ముద్దా ఉమాలోకేష్ | XXXXXXXXXXX0209 | 62605 | 09-నవంబర్-23 | 15.900 | 15.400 |
| 5 | దిల్ సుఖ్ నగర్, హైదరాబాద్ | షేక్ జహంగీర్ | XXXXXXXXXXX8524 | 363117 | 30-మే-23 | 120.600 | 95.500 |
| 6 | మాసబ్ ట్యాంక్, హైదరాబాద్ | మొఘల్ తహియా తరన్నుమ్ | XXXXXXXXXX0379 | 343299 | 09-నవంబర్-23 | 144.800 | 135.200 |
| 7 | శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ | భనావత్ శివ ప్రతాప్ నాయక్ | XXXXXXXXXXX4588 | 31192 | 20-నవంబర్-23 | 7.600 | 7.400 |
| 8 | మెహదీపట్నం, హైదరాబాద్ | అభిషేక్ అగర్వాల్ | XXXXXXXX5165 | 416152 | 10-అక్టోబర్-23 | 114.800 | 110.500 |
| 9 | రోడ్ నెం.2, బంజారా హిల్స్, హైదరాబాద్ | బోను చంద్రశేఖర్ రావు | XXXXXXXXXXX4497 | 32517 | 25-ఆగస్టు-23 | 9.400 | 8.800 |
| 10 | కూకట్‌పల్లి, హైదరాబాద్ | అవిర్నేని హరిబాబు | XXXXXXXX8874 | 151633 | 28-ఫిబ్రవరి-23 | 36.000 | 33.600 |
| 11 | చంపాపేట్ | షేక్ మహమ్మద్ గులాం | XXXXXXXXXXX5145 | 179835 | 09-నవంబర్-23 | 57.500 | 55.300 |
| 12 | చంపాపేట్ | షేక్ మహమ్మద్ గులాం | XXXXXXXXXXX7100 | 74105 | 09-నవంబర్-23 | 24.800 | 19.600 |
| 13 | చంపాపేట్ | షేక్ మహమ్మద్ గులాం | XXXXXXXXXXX0064 | 85553 | 09-నవంబర్-23 | 22.600 | 21.900 |
| 14 | L B నగర్, హైదరాబాద్ | భుక్యా రూప్ సింగ్ | XXXXXXXXXXX0537 | 39397 | 09-నవంబర్-23 | 10.800 | 10.300 |
| 15 | కుత్బుల్లాపూర్, హైదరాబాద్ | జిజ్జరపు నరేష్ | XXXXXXXX7561 | 46451 | 20-నవంబర్-23 | 15.500 | 15.100 |
| 16 | కూకట్‌పల్లి, హైదరాబాద్ | కావ్య కల్లా | XXXXXXXXXXX6064 | 354330 | 10-అక్టోబర్-23 | 105.700 | 89.900 |
| 17 | కూకట్‌పల్లి, హైదరాబాద్ | దుర్గాప్రసాద్ జగతి | XXXXXXXXXXX4416 | 240473 | 09-నవంబర్-23 | 70.300 | 65.300 |
| 18 | మాదాపూర్, హైదరాబాద్ | పులి బెన్సన్ | XXXXXXXXXXX5227 | 68681 | 09-నవంబర్-23 | 18.000 | 17.600 |
| 19 | మాదాపూర్, హైదరాబాద్ | పులి బెన్సన్ | XXXXXXXXXXX9137 | 26749 | 20-నవంబర్-23 | 7.400 | 7.300 |
| 20 | బాచుపల్లి TG | పరమిత రాయ్ | XXXXXXXXXXX1312 | 74142 | 09-నవంబర్-23 | 23.800 | 23.100 |
| 21 | శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ | విగడూరు ప్రవీణ్ కుమార్ | XXXXXXXX0098 | 85714 | 20-సెప్టెంబర్-23 | 22.400 | 21.500 |
| 22 | సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్ | కల్దారి మల్లేశ్వర రావు | XXXXXXXXXXX6258 | 28072 | 30-సెప్టెంబర్-23 | 9.800 | 9.600 |
| 23 | కొండాపూర్ హైదరాబాద్ TG | అభిషేక్ నక్క | XXXXXXXXXXX2549 | 36459 | 20-సెప్టెంబర్-23 | 17.500 | 17.200 |
| 24 | డాక్టర్ ఏఎస్ రావు నగర్, హైదరాబాద్ | పుర్రే అరుణ్ కుమార్ | XXXXXXXXXX1157 | 65992 | 20-నవంబర్-23 | 19.800 | 19.600 |
| 25 | కుత్బుల్లాపూర్, హైదరాబాద్ | గద్దల సైదులు | XXXXXXXXXX9322 | 36442 | 30-సెప్టెంబర్-23 | 10.900 | 10.400 |
| 26 | మాదాపూర్, హైదరాబాద్ | ప్రగల్లపాటి సహజ | XXXXXXXX4242 | 125152 | 25-అక్టోబర్-23 | 33.000 | 32.300 |
| 27 | సైనిక్‌పురి సికింద్రాబాద్ TG | ప్రేమ్ కుమార్ కొల్లా | XXXXXXXXXX0710 | 57530.36 | 28-జూలై-23 | 15.700 | 14.600 |
| 28 | మల్కాజ్‌గిరి, హైదరాబాద్ | వడ్ల రాధ శ్రీ | XXXXXXXXXXX4875 | 300316.64 | 10-అక్టోబర్-23 | 77.800 | 73.500 |
| 29 | బీబీనగర్ | పాకాల శ్రీకాంత్ | XXXXXXXXXXX0762 | 81358.16 | 29-సెప్టెంబర్-23 | 25.400 | 22.500 |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అధారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో **మ. 12.30 గం. నుండి మ.3.30 గం. మధ్య** నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

**అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**